
# కలలు పండినవాళ్ళు

డి. హనుమంతశాస్త్రి

[illegible]

—44వ పేజీ చూడండి



# భూగర్భంలోనికి సాహసయాత్ర

మది ఉండటంచూసి, ఒకప్పుడు సముద్రం ఈ నేలను కప్పిఉండేదని తెలుసుకున్నాను అక్కడే పడిఉన్న రాళ్లమీద అలలగుర్తులు స్పష్టంగా కని పిస్తున్నవి

భూగర్భంలో మాటఇరవై మైళ్లక్రింద ఇంత మహా సముద్రం ఉండటానికి కారణం కొంతవరకూ చెప్పవచ్చు. నా అభిప్రాయంలో, పైన నీరు కొద్ది కొద్దిగా ఒక సందు ద్వారా భూగర్భాంతరాళాలలోకి కారిఉండాలి ఈ సందు ఒకప్పుడు మూసుకు పోయిఉండాలి లేకపోయినట్లయితే ఈ 'గుహ' అంతా నీటితో నిండిపోయి ఉండాలికదా! బహుశః ఈ నీటిలో కొంతభాగం ఆవిరిగా మారిపోయినదేమో? భూగర్భంలో వేడికి తక్కువ లేదుకదా! పైన తేలుతున్న మేఘాలకు, విద్యుత్ ప్రసారాలకు కారణాలు ఈవిధంగానే చెప్పుకోవాలి తుపానులకు కూడా కారణాలు ఇవే అయి ఉండాలి

ఈ సిద్ధాంతం నాకు వచ్చినది. ప్రకృతి వైచిత్ర్యాలు ఎంత ఆశ్చర్యకరంగా ఉంటేనేమి, భౌతిక మయిన కారణాలు కలిగి ఉంటాయి.

వీరు ఇంకటంవల్ల ఏర్పడిన నేలమీద నడుస్తున్నా మన్నమాట ప్రొఫెసర్‌గారు రాతిలో కనిపించిన ప్రతి ద్వారమూ పరీక్షించాడు ఎక్కడ ఏ ద్వారం చూసినా దాని లోతు తెలుసుకొనటానికి ప్రయత్నించేవాడు

లిడెన్‌బ్రోక్ సముద్రతీరం వెంబడే ఒక మైలు దూరం నడిచాము నేల ఎందుకో అకస్మాత్తుగా మారి పోయినది. ఎప్పుడో ఒక బలమయిన భూకంపంవల్ల చిందరవందరగా కదిలిపోయినట్లున్నది. చాలాచోట్ల భూమి లోపలిభాగాలు పైకి పొడుచుకుని కని పించాయి.

గ్రానైట్ ముక్కలతో కలిసిఉన్న తక్కిన శిలావిశేషాలు కుప్పలుకుప్పలుగా పడిఉన్న నేల మీద నడవటం కష్టంగానే ఉన్నది ఇలా కొంత దూరం వెళ్లామో లేదో మా కళ్లకు ఒక వింత దృశ్యం కనిపించినది ఎముకలతో నిండిఉన్న ఒక పెద్ద క్షేత్రం చూశాము. ఇరవై యుగాల జీవాల స్మశానమా అనిపించేట్లు ఉన్నది గుట్టలు గుట్టలుగా ఉన్న ఎముకలు కనుచూపుమేర దాటిపోయేవరకూ పరిచి ఉన్నాయి

భూమిమీద 'మ్యూజియం' ( Museum ) లలో మాత్రం కనిపించే జంతువుల అస్థిపంజరాలు మా కాళ్లముందు పడిఉన్నాయి. మేము నడుస్తూ ఉంటే పుల్లలు విరిగినట్లు విరుగుతున్నాయి ఈ 'అస్థికలకోశం'లోని పంజరాలను శాస్త్రపద్ధ తిలో నిర్మించటానికి వెయ్యిమంది కూవియర్ (Cuvier) లు చాలేవారు కాదు!

నాకు నోట మాట రాలేదు. మా పెదనాన్న ఆకాశం వైపుకి చేతులు ఎత్తాడు. తెరుచుకున్న నోరు, లోతు వెనుక మెరుస్తున్న కళ్లు, పైకీ క్రిందకీ ఆడు తున్న అతని తల, ఇవన్నీ ఆయన ఆశ్చర్యం తెలుపు తున్నాయి. అసంఖ్యాకములయిన లెప్టోతిరియా, మెరికో తిరియా, లోఫియోడన్‌లు మొదలయినవాటి ముందు నుంచుని ఉన్నాడు. ప్రళయానికి పూర్వం ఉన్న జీవుల అస్థిపంజరాలు ఆయన కోసమా అన్నట్లు ముందు పేర్చి ఉన్నాయి. పుస్తకాలంటే ప్రాణం ఇచ్చే ఒక వ్యక్తికి హఠాత్తుగా అలెక్సాండ్రియా గ్రంథా లయంలో వెళ్లిపడితే ఎలా ఉంటుంది? (ఈ గ్రంథా లయం పుస్తకాలన్నీ ఒమార్ ( Omar ) తగలపెట్టించాడుట వీటి బూడిదలోనుంచి పుస్తకా లన్నీ పునర్జన్మ ఎత్తితే?) మా పెదనాన్న, ప్రొఫె సర్ లిడెన్‌బ్రోక్ ఎటువంటివనిపిస్తో తెలు స్తుంది!

కాని ఈ ధూళిలో వేగంగా నడుస్తున్న ఆయ నకు ఇంకా గొప్ప అద్భుతం ఒకటి సంభవించినది: ఒక పుర్రె దొరికినది వణుకుతున్న గొంతుకతో ఇలా అరిచాడు:

"ఆక్సెల్! ఆక్సెల్! మనిషి పుర్రె!"

"మనిషిపుర్రేనా పెదనాన్నా!" అని నేను ఆశ్చర్యంతో అడిగాను. నా సంభ్రమం ఇంతా అంతా కాదు

"అవునబ్బాయ్! ఇప్పుడే మంటారు మిల్నె— ఎడ్వార్డ్స్‌గారూ? మీరేమంటారు క్వాత్రఫాజ్ గారూ? మీరే గనుక నేను—ఓట్టో లిడెన్‌బ్రోక్‌ని— ఉన్నచోట ఉంటేనా!" (సశేషం)

# కలలు పండిన రాత్రి

16-వ పేజీ తరువాయి

ఏమిటి వగైరా ప్రశ్నలకి సమాధానాలు వెతు క్కుంటూ, మానవజాతి చరిత్ర సమస్తం అర్థం చేసుకోవాలి పెద్దపెద్ద లావుపాటి పుస్తకాల్లో దాక్కున్న అనంత విజ్ఞానంలో మునిగి, లోతు తెలుసుకోవాలి! .. ఎన్నో కోరికలు, ఆశలు!

కాని, అవేవీ నిజాలవకుండానే, మెట్రిక్‌తో ముగించి, ఖడివంతులై, పెళ్లి చేసుకుని, సంసా రంలో పడ్డాడు రామయ్యగారు

ఇహ ఆతర్వాతనుంచి మొన్న మొన్న అరవై యేళ్లు నిండేదాకా తనకేం జరిగిందీ తనకే తెలి యదు. ఈ సముద్రంలో పడి మునిగాడా, తేలాడా, ఎంతకాలం తేలాడు, మళ్లీ యెప్పుడు మునిగాడు— యివన్నీ యిప్పుడు తీరిగ్గా కూర్చొని నెమరేసుకుంటూ అంచనా కట్టాల్సిందే గాని, అప్పట్లో అంతుపట్టేవి కావు తండ్రి పోగానే ఖడివంతులు ఉద్యోగానికి రాజీనామా యిచ్చి ఆ వూరికి మకాం మార్చేశాడు అప్పట్నుంచి పొలం చూసుకోడమే పని ఈ నలభై ఏళ్లలో తండ్రి చేసిన అప్పులు తీర్చడం, తల్లి చావు, పెళ్ళాం పురుడు, పిల్లల రోగాలు, చదువులు, పెళ్లిళ్ళు, గాలివాన, పంట నష్టం, ఎద్దు పోవడం—లాంటి వెన్నో విడివిడిగా, ఒకోసారి కలిసి కొన్ని కొన్ని మళ్లీ మళ్లీ ఆయన ఆలోచనల్ని ఆశల్ని మింగేశాయి

చివరి కాయన, తన ఆశలు కోరికలు తీర డంలోకన్నా పెళ్ళాం, పిల్లల ఆశలు కోరికలు తీర్చ డంలోనే ఎక్కువ తృప్తి, ఆనందం పొందాల్సి వచ్చింది ఎప్పుడన్నా దారితప్పి ఏ కొద్దిపాటి విరామ మన్నా మిగిలితే, ఏ కావ్యమో చదువుకొని, తన గమ్యంవైపు ఓ అర్ధంగుళమైనా కదిలినట్టు తృప్తిపడేవాడు

పెద్దపెద్ద పట్టణాలంటే ఏదో అభిమానం ఆయనకి ఆ జీవితంమీద ఏదో మోజు న్యాయం, ధర్మం అక్కడ దొరికినంత త్వరగా తేలిగ్గా ఈ పల్లెటూర్లో దొరకవనుకుంటాడు అలాగే, లావు పాటి పాత పుస్తకాలంటే అపారమైన గౌరవం. ఆ పల్లెటూరి పరిసరాల్లో, మనుల్లో ఎంత లోతుగా పాతుకుపోయినా, ఈ రెంటిమీది మమతా ఆయనలో చెక్కు చెదరలేదు

ఇన్నాళ్లి కాయన జీవితం ఓ గాడిలో పడింది అప్పులూ తనఖాలు మంచి యిల్లూ, పొలం విడిపిం చాడు. ఆయన అయిదెకరాల చెక్కా, ఆ చుట్టు పక్కలకంతకీ మంచి పొలం. ఇంక తన కేబెంగా లేదు ఈ క్షణంలో, 'రా, పోదాం' అని యమ దూత లొచ్చి పిలిస్తే వెన్నంతయంగా, 'చలో' అనేయొచ్చు తను ఒంటరి తన అవసరం ఎవ రికీ లేదు, ఎవరి అవసరమూ తనకీ లేదు.

భార్య పోయింది కొడుకు లిద్దరూ రెక్కల మీద ఆధారపడి దూరంగా వెళ్లిపోయారు ఒకడు డాక్టరు ఒకడు ఇంజనీరు తను మిగిల్చిన కాస్తా వాళ్ల కక్కర్లేదు. ఆ యిల్లూ, పొలం ఒక్కగా నొక్క కూతురికి రాసిచ్చేశాడు. అల్లుడా వూర్లో పెద్ద మోతుబరి. కూతురూ, అల్లుడూ తమ దగ్గి రుండమని కాళ్లా వేళ్లా పడ్డారు ససేమిరా అన్నాడు రామయ్య

"ఇలా ఎత్తయిన దిబ్బమీద కూర్చొని మీ సంసార జంజాటాన్నలా చూస్తూ నవ్వుకుంటూం టాను. పొట్ట గడుపుకోడానికి నాక్కాస్త వడే స్తుండండి, చాలు" అదే ఆయన వాళ్ల కిచ్చిన సమాధానం

ఊరి బయట పొలం పక్కగా మెరకమీద ఓ పూరిగుడిసె వేసుకున్నాడు అందులోనే మకాం. తనే వంట కొబ్బరిమట్టల్ని మధ్యకి చీల్చి, ఒక దానిమీ దొకటి ఉంచి పక్కలాగా వేసాడు పచ్చి ఉన్నంతకాలం చల్లగా, మెత్తగా ఉంటాయి అరి పోగానే మరో కొత్త పరుపు! ఊరు లైబ్రరీ లోంచి లావుపాటి పుస్తకాల్ని తెచ్చుకుని ఓపిగ్గా చదివేవాడు ఒకోసారి ఏం చేయకుండా లేత ఎండలో మెరిసే ఏటి యిసకకేసి చూస్తూ కూర్చొనిపోయేవాడు. జీవితంలో ఎన్నడూ కని విని యెరుగని అనంతమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యం! పండుటాకు! పట్టున్నంతకాలం యిష్టం మొచ్చి నట్టు రెపరెపలాడుతుంది. లేనప్పుడు ఏ గొడవా లేకుండా రాలిపోతుంది

తెల్లటి గడ్డం, జుట్టు, మొలని తెల్లపంచ, గుడిసె ముందు చలనం లేకుండా ముక్కాలి పీట మీద, గంటలకొద్దీ యేటో చూస్తూ కూర్చొని పోయే ఆయన్ని చూస్తే, మన ఋషులనేవాళ్ళు ఇలానే ఉండేవాళ్లేమో అనిపించేది

మొదట్లో గడియారంలాంటి పాత జీవితపు అలవాట్లు తప్పి నడవడం కష్టమైంది ఆయనకి.

అయిదింటికే లేచి యిల్లూ, వాకిలీ తుడవడం, చుట్టూ పూలమొక్కలకి నీళ్ళుపెట్టి ఏట్లో మునగడం, పన్నెండు గంటలకి తిండి, చీకటి పడ గానే నిద్ర.

కాని, నెమ్మదినెమ్మదిగా ఆయనకే గాదు గొడ్డు బ్రతుకంటే రోత ఎక్కువైంది ఇల్లూ వాకిలీ రోజూ ఎందుకు తుడవాలి ? ప్రొద్దున్నే స్నానం చేయకపోతే నేం ? ప్రతీది వేళప్రకారం చెయ్యాలనేక్కడుంది ? అసలు చెయ్యకపోతే ఏ దేవు డేడ్చాడు ? .... ఈ ప్రశ్న లెన్నిటితోనో వత మతమయి, చివరికి తన నిన్నాళ్ళూ నడిపిన నియమాలు, కట్టుబాట్లు కూనిసచివ్వాలనీ, వాటి మీద యిప్పటికన్నా తిరుగుబాటు చెయ్యాలనీ నిర్ణయించుకున్నాడు రామయ్యగారు.

ఆ తర్వాత పట్టుదలగా ఏడెనిమిది గంట లయినా పక్క వదిలేవాడు గాదు ఒకోసారి యిల్లు తుడవడం, అన్నం తిన్నవెంటనే శుభ్రం చెయ్యడం మొదలైన మామూలు పనుల్ని కావాలని మర్చిపోయేవాడు. ఇదివరకట్లా చీకటిపడ్డంతో పక్కని చేరడం మానేశాడు.

అలా చీకట్లో కూర్చుని నక్షత్రాలు, ఏరు, తోట, ఊరు యివన్నీ దూరాన్నుంచి ఒక్కడూ చూస్తూంటే, రామయ్యకి ఏవో కొత్త అందాలు, రుచులు తెలుస్తున్నట్టు, తన కీమునలితనమంతా పోయి మళ్ళీ యౌవ్వనంతో అడుగు పెడుతున్నట్టు అనిపించేది చంద్రుడికి మనకీ మధ్య విశాల అవకా శాల్ని నింపే మెత్తని పొగలాంటి వెన్నెల, ఏరు ఎగబోసిన చల్లగాలికి రావాకులూ వచ్చి గడ్డి యుగ ళంగా పలికే రహస్యాలు, అర్ధరాత్రి కలత నిద్రలోంచి తల్లిపిట్ట, పిల్లకోసం మత్తుగా గునిసే జోలపాట — ఇవన్నీ చూస్తూ, వింటూ, లోకానికంతకీ యెత్తుగా, దూరంగా ఆ దిబ్బమీద నిశిరాత్రి ఒంటరితనంలో, ఈ నగ్నంగా నిద్ర పోతూన్న ప్రపంచంపైపు చేతులు జాచి ఒక తకం మూగ ఆరాధనలో తన్మయుడై ఎన్నో గంటలు నిలబడి పోయేవాడు

నెమ్మదిగా ఊర్లో రావితాతకి పిచ్చెక్కిందనో, పెక్కుతూందనో పుకార్లు మొదలయినాయి ఆయన చేసే ప్రతిపనీ పరిశీలించేవారు. గుచ్చి గుచ్చి ప్రశ్నల్ని కురిపించారు రోడ్డుమీద ఆగి విల్చొని ఆయనగుడిసెవంక తొంగితొంగి చూసే వారు

ఇదంతా చూస్తే ఆయన కెంతో జుగుప్స కలిగేది. ఈ మనుష్యు లంటర్నీ రాళ్ళగా మారిపోం డని శపించేయా లన్నంత కోపం వచ్చేది ఈ విప రీతమైన కోపం, విసుగుదల, చికాకులోంచే ఆయన చేసిన ఆ గొప్ప సాహసానికి పునాదులు లేచాయి

రామయ్యగారు పాత నియమాలమీద అల వాట్లమీద చేసిన తిరుగుబాటు క్రమేపీ విస్త రించింది ఆయన దృష్టి నెమ్మదిగా కావ్యాలు ప్రబంధాల్నుంచి నవలలమీదికి మళ్ళింది ప్రతీ సాయంకాలం ఏటొడ్డు యిసకలోకి వాలుకుర్చీ లాక్కొని సాగిలబడేవాడు

ఆకాశం నీలంలో బొమ్మల్లాంటి రంగు రంగుల మేఘాలు, నీళ్ళకి కొద్దిగా యెత్తున తెల్లటి కొంగలబారులు, అంకల్నుంచి యిళ్ళకి పోతూ పదాలు పాడుతూన్న పాలేర్లు, పశువుల్లు దూరంగా, ఒంటరిగా తాటిచెట్ల నిద్రపోతున్నట్టు — వీటన్నిటి మధ్య, వీ టన్నిటికీ సరిగ్గా అతుక్కుపోతూ తెల్లగా ముచ్చటా ముసలాయన !

అలా నులకమంచానికి కాళ్ళు నిగడదన్ని పడు కుని రామయ్యగారు సౌందర్యం, ప్రేమ, ప్రకృతి, ఆరాధనలాంటి వాటిగురించి ఎంతో చదివే వాడు. ఆయనలో ఏవో కొత్తకొత్త ద్వారాలు తెరుచుకుంటున్నట్టు యింతకాలం మరుగున పడున్న అజ్ఞాతశక్తులేవో కొత్తమెరుగులు దిద్దు కున్నట్టు అనిపించేది ఒక్కొక్క పుస్తకం చద వడం ముగించి మూయగానే, ఆయన మెదడులో ఎన్నో ఆలోచనలతరంగాలు ఒకదానివెంట ఒకటి తోసుకొచ్చి ఏదో బాధతో, తెలియని వాంఛతో అశాంతిని నింపేవి. కాని ఆబాధలో అశాంతిలో ఎంత మాధుర్యం, ఆనందం !

ఒక నవలని ముగించినరాత్రి తెల్లవారు ఝాము మూడుగంటలకి ఆయనలో ఒక ఆలో చన మెరిసింది. ఆ నవలలో అబ్బాయి చాలా కష్టపడి యూనివర్శిటీలో ప్రవేశం పొంద గలిగాడు యూనివర్శిటీలో అతని జీవితం చాలా ఉత్తేజ కరంగా ఆనందంగా గడిచింది అత నక్కడున్న మూడేళ్ళలోనూ, కలకాలం జ్ఞాపకముంచుకో దగిన అద్భుతమైన సంఘటనలు ఎన్నో జరి గాయి మళ్ళీ అతనిదేం బాగా డబ్బున్న కుటుంబం కాదు. తనలాగా అతనూ మధ్యతరగతివాడే. రామయ్యగారి ఆలోచనలు గొలుసుకట్టుకుని సాగి పోయాయి చాలాదూరం

కవిత్వానికీ, కలలకీ, జీవిత పరమార్థాన్ని గ్రహిం డానికీ, యింకా యెన్నో, కేవలం చదువులికి సంబంధించని పరమసత్యాల్ని ఆకళింపుచేసుకో డానికి అద్భుత అవకాశాల్ని సృష్టిస్తుంది యూని వర్శిటీ తన బ్రతుకంతా ఆ జీవితాన్నిగూర్చి ఊహించుకోడంతోనే గడిచిపోయింది ఈనాడు తన ఊహలని వాస్తవం చేసుకోడానికి అడ్డేమిటి? ఈ ఆఖరి ఘడియల్లో నన్నా, తన ఆశల్ని నిజా లుగా మార్చుకోగలిగాడన్న తృప్తి దక్కితే తన బ్రతుకు మరింత పరిపూర్ణం, అర్థవంతం అవుతుం దేమో !

"మాధవయ్యగారు వంటరిగా ఉన్నప్పుడు తనలో తాను గొణుక్కునే వారేనా?" సాక్షిని న్యాయ వాది నిలవేసి అడిగాడు.

"ఏమో తెలియదండీ!"

"నిజమే పాపం నీకు తెలి యదు! అయినా ఆయనకు నీవు ఆప్తమిత్రుడవుకదూ?"

"అసలు సంగతిది" సాక్షి చిరా కుగా చెప్పాడు. "ఆయన వంట రిగా ఉండగా నేనెప్పుడూ ఆయ నతో ఉండలేదు."

బి. విశ్వపతి (కాకినాడ)

రామయ్యగారు చివరికి, తన అరవై అయిదో యేట, యూనివర్శిటీలో చదువుకోవాలని నిశ్చ యించుకున్నాడు పైన నక్షత్రాలు మిణుకు మంటున్నాయి. తెల్లవా లొస్తోందని కోడి మేలు కొలుపు పాడింది రామయ్యగారికి తృప్తిగా నిద్ర పట్టింది

తెల్లారి నిద్రమత్తు వదిలాక ఆయన నిర్ణయం కొద్దిగా సడలినట్టు అనిపించింది పెద్ద పెద్ద యూనివర్శిటీభవనాలమధ్య విశాలమైన మైదానాల్లో ఆనందం ఉత్సాహం వెల్లివిరు స్తున్న పడుచు అబ్బాయిలమధ్య, దూరంగా ఒక్కడూ ఒక్కగా, బింకంగా తడబడుతూ అడుగు లేస్తున్న ముసలి ఆకారం ! కళ్ళముందు మెది లింది

తన నేనాడో వదిలివెళ్ళిన వాటిని వెంబ డించాలని చూస్తున్నాడు తను. కాలానికి ఎదు రీదడం వెర్రితన మవుతుందేమో ! దీనికి ముగింపు చివరికి అవజయం, అవమానం, హేళన .....

కాని తనకీ కాలేజీ కుర్రాళ్ళకీ చాలా పోలిక లున్నాయి కనబడిన ప్రతీదాన్ని ఆమోదించేయ కుండా వాటి ఉనికిని ప్రశ్నించి, చర్చించి అంత రార్థాన్ని తెలుసుకోవాలన్న ఆసక్తి, ఆరాటం వాళ్ళకి మల్లే తనలోనూ ఉన్నాయి. ఈ చదువుల్ని ఏవో సంకుచిత లాభాలకోసం కాకుండా లోలోపలి సది ధుల్ని విస్తరింపజేసుకోడం కోసం కొనసాగించా లనే కోరికా, అన్వేషణా, తనూ వాళ్ళతో పంచు కుంటున్నాడు ప్రతీ చోటా, రకరకాల రూపాల్లో అన్నివేళలా దర్శనమిచ్చే విశ్వసౌందర్యమూర్తిని ఆరాధించాలనే తపన, తృష్ణ వాళ్ళతోబాటు తన లోనూ అసంతృప్తినీ, అశాంతినీ రేకెత్తిస్తాయి. ఇలా ఆలోచించి, ఆలోచించి .....

చివరి కాయనమీదికొచ్చిన ముసలితనాన్ని దూరంగా నెట్టే యూనివర్శిటీ చదువుకోసం సిద్ధ మయ్యాడు

తనింకో మెట్టు దాటితేనేగాని యూనివర్శి టీలో చేరడానికి వీల్లేదు అందుకోసం, ఆ మెట్టు దాటడానికి రామయ్య యెంతో కృషిచెయ్యాల్సి వచ్చింది నలభై యేళ్ళ క్రితం మర్చిపోయిన పాఠా లన్నీ గుర్తుకు తెచ్చుకోవాలి పాతరోజుల్లో పొలంలో పనిచేసినంత పట్టుదలతోనూ రోజుకి పద్దెనిమిది గంటలు కష్టపడి ఆ అడ్డుకాస్తా తొలగించాడు

నులకమంచం, వాలుకుర్చీ, కొబ్బరి చాపలు, కుండలు వగైరా అన్నీ అల్లుడింటికి చేర్పించి, కొత్తబట్టలతో, కొత్తఆశలతో, ఆలోచనలతో రైలెక్కాడు రామయ్య అతనిప్పుడు యూని వర్శిటీ స్టూడెంటు బాబు !

ఎంతటి కలాలోకపు ఊహల బాబయినా రామయ్య మూర్ఖుడుగాదు తను చేసిన తప్పు తెలుసుకోడానికి వారం పదిరోజులు మించి పట్ట లేదు నిజానికి తను చేసింది ఒకటి కాదు, ఎన్నో తప్పులు!

మొదట్లో తన వృద్ధాప్యం గురించి బెరుకుగా బెంగగా ఉండేది రామయ్యకి. రామయ్య ఊహల్లో యువకులంటే ప్రాణాలకి తెగించిన సాహసం,

ఆదర్శాలు, కవిత్వం, అత్యున్నత భావాలు, అన్వేషణ మొదలైన ఎన్నో అద్భుతవిషయాలకి ప్రతినిధులు ! వాళ్లందరిమధ్యా తనొక మరకలా, మచ్చలాగ తయారౌతాడేమోనని భయపడేవాడు. తనని చూసి నవ్వుకుంటారని బాధపడేవాడు.

క్లాసులో ముందుబెంచీమీద, గాలరీ కంతకీ క్రిందన కూర్చుని, తన మనమడి వయసున్న లెక్చరర్లు చెప్పే పాఠాల్ని ఓపిగ్గా వింటూ జాగ్రత్తగా రాసుకుంటూన్న తనని చూసి నిజంగానే అంతా నవ్వుకున్నారు, హేళన చేస్తున్నారు కాని యెందుకు ? తను వాళ్లందరికన్నా మరీ యువకుడైపోవడమే కారణం. తన ముసలితనం మటుకు కాదు.

ఉదాహరణకి తన రూంమేటు వెంకట్రావుతో జరిగిన సంఘటన వెంకట్రావు, భార్య ఇద్దరూ స్కూలుఫైనలు పాసయి టీచరు చేసేవాళ్లు. వెంకట్రావు పనిలోనే ఉండి భార్యని బి. ఏ కి చదివించాడు ఆతర్వాత భార్య ఉద్యోగంలో ఉంటూ యితన్ని బి ఏ పాస్‌చేయించింది. మళ్లీ ఆమె యూనివర్శిటీలో ఎం. ఏ. పూర్తి చేసి లెక్చరరయింది తనిప్పుడు ఇక్కడ జేరి చదువుతున్నాడు ఇలా సాంఘిక జీవితంలో పైకెగబాకడంకోసం, సంఘంలో తమ స్థాయిని ఒక్కొక్కమెట్టే పైకి నెట్టడంకోసం చదువు నుపయోగించుకుంటున్న వెంకట్రావు మూర్ఛపొయ్యాడు, రామయ్యగారు కేవలం సాహిత్యం మీది ప్రేమకోసం చదువుకుంటున్నాడని తెలియగానే "నీ కెందుకయ్యా యిప్పుడు కాటికి కాళ్ళు జాచుకుని యీ చదువు ? యీ షెల్లీ, కీట్సు, షేక్స్పియరు ఇవన్నీ ఎందుకు నీకు ? ఏం సాధిస్తావు ? ఉద్యోగం చెయ్యాలనా ? డబ్బు సంపాదించాల్నా ! హాయిగా ఇంటిదగ్గర కూర్చొని భగవద్గీతో, భాగవతమో చదువుకుంటూ ముక్తిమార్గ మాలోచించుకోక ! .... ఇదుగో చూడు చెప్తున్నా. నేను ఎనిమిదేళ్ళు ఐడివంతులుద్యోగం చేశాను. ఎంతో అనుభవం గడించాను. ఈ జీవితం గురించి ఎంతో తెలుసు నాకు. నేను నిక్కచ్చిగా చెబుతున్నా, విను—నువ్వు చేసే పనికి అర్థమేంలేదు!"

కష్టపడి చదివి, పాసై, ఘనతపొంది, పెద్ద పెద్ద ఉద్యోగాల్లో డబ్బు గడించి సాంఘికంగా పరపతినీ, హోదాని కొనుక్కోడానికిగాకుండా, జీవితాన్ని, ప్రపంచాన్ని యింకా ఎక్కువగా అర్థం చేసుకోవాలని, మిగిలిన కొద్ది సంవత్సరాల్ని తృప్తిగా రసవంతంగా, ఉల్లాసంగా గడపాలని అనుకోడం, యూనివర్శిటీయువకు లందరికీ మరీ కుర్రతనంలా కనిపించింది అందరూ అతన్ని చూసి పిచ్చెత్తించేలాగ నవ్వేవారు. 'మెస్'లో యితని కెదురుగ్గా కూర్చొని చదువుకి గమ్యం, లక్ష్యం ఏమిటి అనే విషయంమీద వెకిలిగా చర్చలు జరిపి సూదిపోట్లు పొడిచేవారు. కాలేజి అంతకీ తను వెలి తను నాగరికలోకంలోకి దారితప్పి వచ్చిన అడవిమృగంలాగ, కాందిశీకుడులాగ భావించుకునేవాడు, రామయ్య అతని ఊహల్లో యూనివర్శిటీ చుట్టూ ఉన్న పొగమంచు విడిపోయింది.

ఇద్దరు కుర్రాళ్ళు రామయ్యని "ఏడిపించడమే" లక్ష్యంగా పెట్టుకుని వెంబడించడంతో అతను హాస్టల్నుంచి మకాం మార్చేశాడు. రోజా

# కలలు పండినరాత్రి

రోజుకి మరింత దుర్భరమవుతోంది బ్రతుకు తన గుడిసెదగ్గర అద్భుతమైన సంటరితనంలో గడిపిన ఎన్నో మధురక్షణాలు గుర్తుకొచ్చి బాధగా, జాలిగా మూలిగేవాడు రామయ్య.

యూనివర్శిటీవిద్యార్థులు రెండు రకాలు చదువుకోడానికి వచ్చినవాళ్ళు, ఆనందించడానికి వచ్చినవాళ్ళు. రామయ్యకు మొదట్నుంచీ యీ రెండోరకం మనుషుల్ని చూస్తే ద్వేషం, కోపం ఎక్కువ వెంకట్రావు, అతనిలాంటి యింకా చాలా మంది, వీళ్ళని అసూయతో, ఉక్రోషంతో ఈసడించుకుంటారు. కష్టపడి పుస్తకాల కతుక్కుపోయి, రేయింబవళ్ళు సర్వం మర్చి చదువుకునే వాళ్లంతా మంచివాళ్లనీ, గొప్పవాళ్లనీ, ఏదో పాడుకుంటూ రాసుకుంటూ, వెర్రిగా వెళ్ళకి వెళ్ళు,

---

"ఆచవటేనా మన కలెక్టరు?" విందుకు వచ్చిన ఒక పంచాయతీ అధ్యక్షుడు వేలుతో చూపిస్తూ తన పక్కనున్న ఒక పెద్దమనిషిని అతితెలివిగా అడిగాడు.

"ఏమిటా ఆ అమర్యాద ? నేను కలెక్టరుగారి తమ్ముణ్ణి తెలుసా" పెద్దమనిషి గుర్రుమాడు.

"బ్రతికిపోయాను. శేనవరోష్ మీకు తెలియదుగా ?" పంచాయతీ అధ్యక్షుడు రెండు నిమిషాల తరువాత తెలివితెచ్చుకుని యాంత్రికంగా అన్నాడు.

బి. పమిడేశ్వరరావు (ఏలూరు)

---

కవిత్వంలో కలల్లో తేలుతూపోయే ఈ రెండో రకం మనుషులు, ఎవరో పంపే డబ్బు ఖర్చుపెట్టి సుఖాన్ని, ఆనందాన్ని కొనుక్కునే నీచులనీ అనుకునేవాడు రామయ్య చివరికి తననీ వీళ్ళలోనే ఒకడుగా నలుగురూ జమకట్టాక రామయ్య దృష్టిలో తూకం మారింది

ఓ నెలరోజులు గడిచాయి. ఆదివారం మధ్యాహ్నం ఒక్కడూ నడిచివెళ్లి యూనివర్శిటీవెనక కొండ యెక్కాడు అక్కడ్నుంచి చూస్తే యూనివర్శిటీ, పెద్దపెద్ద భవనాలు, ఊరు, ఊరు చుట్టూ వలయంలా చుట్టిన ఎర్రని యిసక, అవతల తెల్ల బోర్డరుతో సముద్రం, దూరంగా సముద్రంలో ద్వీపాల్లాంటి ఓడలు, కెరటాలతలల మీద మరగమరకలు,—వీటన్నిట్నీ చూస్తే తన పల్లెటూరి దిబ్బ, యేరు నుంచి యీ కొండ, సముద్రందాకా తన ప్రయాణం కళ్లెదుట కట్టింది. ఈ ప్రయాణానికి అర్థముందో లేదో, ఇది ఎలా ముగుస్తుందో తేల్చుకోలేడు తను. కాలమే ఈ చీకటితెరల్ని తొలగించాలి. కాని అప్పుడింక పశ్చాత్తాపం తప్పించి గత్యంతరం ఉండదేమో ! .... ఏదో ఆలోచించుకుంటూ అలా నిలబడిపోయాడు రామయ్య

కొండమీద మూలగా ప్రేమస్వరూప్ కనబడ్డాడు రామయ్యగారి క్లాసులో ఆయనతర్వాత అంత చిత్రమైన మనిషి ప్రేమస్వరూప్ ఒక్కడే. ఆయనలాగే అతనూ ఆ పరిసరాలకి కొత్త. డబ్బున్నవాడని ప్రతీతి. ఎప్పుడోగాని కాలేజీకి రాడు ఎంతసేపూ లైబ్రరీలోనో, బీచీ ఒడ్డునో ! ఎవరితోనూ మాట్లాడడు వెంకట్రావులాంటి వాళ్ళు విమర్శించే గుణాలు అతనిలో చాలా ఉన్నాయి. రామయ్యగార్ని చూడగానే లేచివచ్చి ప్రక్కన కూలబడ్డాడు.

"సీనరి గొప్పగా ఉందికదూ !" ప్రేమస్వరూప్ పెదిమలు తమాషాగా చిరునవ్వురూపంలో తెరుచుకున్నాయి. రామయ్య కానవ్వు, తనింతదూరం వెదుక్కుంటూ వచ్చిన జీవితసౌందర్యాని కంతకీ ప్రతిబింబంలా తోచింది.

"ఇలాంటి దీ ప్రపంచంలో యింకెక్కడా లేదేమో !"—ఏదో నోట కొచ్చింది అన్నాడు తను.

"ఇప్పటిదాకా మీగురించే ఆలోచిస్తున్నాను" కొద్దిసేపాగి అన్నాడు ప్రేమస్వరూప్. వాళ్లిద్దరూ మాట్లాడుకోడం అదే మొదటిసారి

"ఉహూఁ !"

"చూడండి రామయ్యగారూ ! మీ గురించి తెలుసుకోవాలని ఉంది నన్ను చూసినట్టుగానే మిమ్మల్నీ అంతా చిత్రంగా, తమాషాగా చూస్తున్నారు. మీ రూంమేటు వెంకట్రావులాంటి రాత్రి పగలూ రుబ్బే పెద్ద మనుష్యులికి మనం పటి ఘోల్సులాగ కనబడతాం .... అంతేగాదు, ఇంకా చాలా పోలికలున్నాయి మనిద్దరికీ. మన మిక్కడికి వచ్చింది హాయిగా కలలుగంటో, సర్వం మర్చిపోయి, కవిత్వం పాడుకోడానికి ! అది వాళ్ల కర్థం అవదు .... "

"నే నిక్కడికి వచ్చింది కలలు కనడానికని మీ కెవరు చెప్పారు ?" రామయ్యగారికి కొద్దిగా కోపం వచ్చింది.

"అప్పుడప్పుడు మీలో మీరే ఏమిటో మాట్లాడుకుని, నవ్వుకోడం, కోపగించుకోడం చూస్తే అలా అనిపించింది అసలు మనం దేనికోసమొస్తే వీళ్ళకేం ? హాయిగా బీచి ఒడ్డు వెన్నెట్లో కవిత్వం చదువుకుంటో, రాసుకుంటో, ఇసకలో పిచ్చుక గూళ్ళు కట్టుకుంటామంటే వీళ్ల కేంపోయింది చెప్పండి ? ఊరికే నలుగురూ కూడి దానిమీద వాదనలు చేయడ మెందుకు ?

"బ్రతకడానికి పొయిట్రీ పనికిరాదు గనుక !"

"కాని నేను బ్రతకడానికి కాదుగా వచ్చింది! జీవించడానికి కవిత్వం కలలూ చాలా అవసరం ... సరే, పోన్లెండి అవన్నీ వాదిస్తే చాలాదూరం పోతుంది ఈ పుస్తకం చదివారా ?"

రామయ్య మోట చేతుల్లోపడి నలిగిపోతుందేమో నన్నంత మృదువుగా, నాజూగ్గా ఉం దా పుస్తకం. రామయ్య భయం భయంగా అది పట్టుకుని పేజీలు తిరగేశాడు. చక్కటి అట్టతో, అంద

# కలలు పండినరాత్రి

మైన అక్షరాల్తో మధ్యమధ్య బొమ్మల్తో నున్నితమైన కాగితంమీద చూడ్డానికి బాగుంది. అందులో దొకరకం వింతశైలి. మరీ మామూలు భాషలో రాసినా ఎంతో ఉన్నతమైన భావాలు పొదిగిన గేయాల సంకలనమది.

"దీన్ని చూడలేదుగాని, ఇలాంటి దేదో ఈ లోకంలో ఉండితీరాలని నాకో మూఢ నమ్మకంలాంటిదుండేది" రామయ్యగారు లోప ల్లోపలే గొణుక్కున్నాడు.

"ఆ కొండ కవతల పల్లెటూరు టెంటు హాల్లో ఈ రాత్రి మల్లీశ్వరి సినిమా. వెళ్దాం వస్తారా !"

సినిమా గురించి వినడమేగాని చూడలేదు రామయ్య అసలు ఏ రకం అభిప్రాయమూ లేదు. ప్రత్యేకించి ఆ సినిమా ఏమిటో దానిలో విశేష మేమిటో అంతకన్నా తెలీదు. "ఓ, తప్పకుండా!" అనిమాత్రం అనేశాడు.

ఆరాత్రికి భోజనంస్థానే వేడ అరటి పళ్లతో తృప్తిపడగా యింక సినిమా చూడ్డానికి మాత్రం డబ్బులు మిగిలాయి, యిద్దరి దగ్గరా కలిపి. ఆ చూడ్డంలోనూ అందరికన్నా ముందుగా నేలమీద కూర్చొని ఏదో తెలియని ఉత్కంఠతో ఆనందంతో యిద్దరూ అర్ధరాత్రిదాకా ఓపిక బట్టి సినిమా చూశామనిపించుకున్నారు.

"ఇక్కడ్నుంచి యూనివర్శిటీకి ఆరుమైళ్ళ పైన ఉంటుంది. నడవగలరా ? అంతదూరం" ప్రేమస్వరూప్ ప్రశ్న తన వయస్సుకీ తనకీ ఓ సవాలు అనిపించింది తన ప్రయోగానికిదొక పరీక్ష.

నిజాని కాయనకి యూనివర్శిటీ కెలా వెళ్లాలో దూరం ఆరుమైళ్లో, అరవైమైళ్లో తెలియదు. అయినా సరే పట్టుదలగా నడిచే పోదాం అని మాత్రం అనేశాడు.

మనకవెన్నెట్లో పడి యిద్దరూ అదే పనిగా బనకదారులవెంబడి, రాళ్లగుట్టలపైన నడక సాగించారు. మధ్యమధ్య తోటల్లోపడి ఏవో పళ్లు రాల్చేడు స్వరూప్. తనూ అతనితోపాటు చెట్లెక్కి పసిపిల్లాడిల్లా కొమ్మలూపి సంబర పడ్డాడు రామయ్య. ఆ కొండల మధ్య లోయలో భయంకరమైన ఒంటరితనం నిశ్శబ్దంలో అరుస్తూ, పాడుతూ, చిన్నపిల్లల్లాగ రోడ్డు ప్రక్క గుంటల్లో నిద్రపోతున్న కుక్కల్ని లేపి తరుముతూ, దూరంగా బెడ్డలు విసిరి పరు గెడ్తూ ఏమేమిటో మాట్లాడుకున్నా రిద్దరూ. చాలసేపు స్వరూప్ మాట్లాడాడు అతనివి చాలా వరకు ఊహాలు, కలలు అనుభవాలు తక్కువ.

ఆ తర్వాత రామయ్యగారు తన అరవై అయి దేళ్ల జీవితంలో మరుపురాని ప్రతీ సంఘటననీ, అభిప్రాయాల్ని, అనుభవాల్ని, అన్నిట్నీ ఏకరువు పెట్టాడు. ఆయున దెక్కువగా వాస్తవానికి, అనుభ వానికి ముడిపడి ఉంది. వాళ్లిద్దరికీ ఆ రాత్రి ఒక తియ్యని కల. ఎప్పట్నుంచో వాళ్ళ పోల్చుకోలేని వాళ్లిద్దర్నీ కలతబెట్టిన స్వప్నం ఈనాటికి నిజమై సాక్షాత్కరించింది.

యూనివర్శిటీ జేరేసరికి తూర్పు తెల్లరంగు పులుముకుంటోంది.

"ఎంత హాయిగా అయిపోయింది ఈ రాత్రి ! ఇంక ఎప్పటికీ లేవకుండా నిద్రపోయి కలల్లోనే బతకడం మంచిది, ఈనాటి జ్ఞాపకాలు చెరిగి పోకుండా ఉండాలంటే !" రామయ్యగారు ఒకరకం ఉద్వేగంలో ముగింపు పలకబోయాడు.

"నిద్రపోడమా ! నో స్పెన్స్ ! ఇక్కడే ఉండండి ! ఇంతటి మహాకావ్యానికి ముగింపు యింత చప్పగా ఉండకూడదు ! పైగా ఆకలి దంచేస్తోంది రూంకి పోయి డబ్బు వేసుకొస్తాను. బయటికిపోయిఏదన్నాతిందాం.కాస్తఆగండి ప్లీజ్ !"

రామయ్య తెల్లారేదాకా, చచ్చేదాకా అక్కడే నిలబడి ఆగిపోడానికన్నా సిద్ధమే ! ఆయ నింత దాకా జీవితంలో ఎంతోమేరప్రయాణించాడు. వెంకట్రావులాంటివా ళ్లెందర్నో సహించాడు—ఒక్క ప్రేమస్వరూప్ కోసం !

రామమూర్తిగారు తీరుబడిగా కూర్చుని, పెళ్ళిఅయిన కొత్తలో తాను సీతమ్మగారికిరాసిన ఉత్త రాలు తగలబెడుతున్నారు.

"ఆ ఉత్తరాలలా నాశనం చెయ్యడానికి మీ మనస్సెలా ఒప్పిందంట?"సీతమ్మగారు మండి పడ్డారు.

"ఓయ్ వెర్రిదానా ! నీమంచి కోసమే ఈ పని చేస్తున్నా. నే చచ్చింతరువాత, నాకు పిచ్చని చెప్పినా వీలునామా చెల్లదని ఎవరూ అనకుండా చెయ్యాలనే నా ఉద్దేశం" రామమూర్తిగారు ఆమెను శాంతపరచారు.

వి. పుండరీకాక్షయ్య (నిడదవోలు)

సరిగ్గా బట్టలు వేసుకోడం చేతకాని యీ నాటు మనిషీ, మరీ నాజూకుమనిషీ, చెట్టాపట్టా లేసుకుని అంత పొద్దున్నే కాంపస్‌లో నడిచి వెళ్తూంటే అంతా బ్లాకు వరాండాల్లోంచి వింతగా చూశారు. మెస్‌లు, హోటళ్ళు ఇంకా యేం తెరిచినట్టు లేదు. ఎవరో పనివాళ్ల కోసం పెట్టిన నాటురకం పాకహోటల్లో మాత్రం గుడ్డిదీప మొకటి వెలుగుతోంది.

"అక్కడేదో కొనుక్కొస్తాను. రూంకి పోయి టీ చేసుకుని తాగుదాం"

పైకప్పంతా దిగజారిన ఆ పూరి పాకలోకి వెళ్లి రెండు ఉప్మా పొట్లాలు కట్టించు కొచ్చాడు స్వరూప్ ఆ మనుష్యులు వస్తువులు అన్నీ కొత్తగా కనబడుతున్నాయి రామయ్యకి. ఆ రాత్రి ఆయన చాలాదూరం ప్రయాణంచేశాడు.

స్వరూప్‌గదికి గుమ్మాలముందు, కిటికీల ముందు అందంగా తెరలు కట్టబడి ఉన్నాయి. గదినిండామాత్రం ఏవో నిత్యావసరాలుకాని చిత్రమైన వస్తువులు, ఆల్బమ్స్, ఆర్ట్బుక్స్, బుల్‌బుల్, అందమైన పుస్తకాలు అన్నీ చిందర వందరగా ఎక్కడపడితే అక్కడ పడిఉన్నాయి. అవన్నీ చూస్తుంటే రామయ్యగారి కేదో ఆనం దంగా ఉంది. వాలుకుర్చీలో కూలబడి స్వరూప్ కలిపి యిచ్చిన టీ తాగి ఒకరకం మత్తులో పడ్డా డాయన.

స్వరూప్ కాసేపు బుల్‌బుల్ వాయించాడు. "నాకు పాటేదీ రాదు ఊరికే ఇలా బుద్ధి పుట్టినప్పుడు టింగ్‌టింగ్ మనిపించి సంతో షించడమే !"అతను వాయించింది బాగుందాలేదా అన్నవివక్షత చేయగల స్థితిలో రామయ్యగారు లేరు.

ఆతర్వాత స్వరూప్ తను రాసిన పాటలేవో పాడి వినిపించాడు. రామయ్యగారి కదొక కొత్త అనుభవం. రాసింది ఏం బాగున్నా బాగోకపోయినా, రాసినవాడు ఎదురుగ్గా నిలబడి తనకి వినిపించడ మనేది అంతకుముందు ఆయన ఎరగని ఆనందం. కాస్సేపు ఏవో విషయాలమీద చర్చచేశారు. సంభాషణలు నెమ్మదినెమ్మదిగా మందగించాయి. ఇద్దరికీ ఆవలింతలు వరంపరగా వచ్చేస్తూంటే ఇంక వెళ్లడానికి కాలమయిందని గ్రహించాడు రామయ్య స్వరూప్‌దగ్గిరసెలవు తీసుకుని వెళ్లి పోతూంటే, రామయ్యగారికి తనకలలు పండిన ఆ రాత్రిని, మళ్లీ మళ్లీ పునరావృత్తం చేసుకోవా లన్న దీక్ష ఎక్కువైంది. "నాకూ ఓ అవ్వుడు దొరికా డివ్వాళ్టికి ! యింకేం బెంగలేదు." అను కుని సంతోషపడ్డాడు కాస్సేపు.

కాని మేడమెట్లన్నీ యెక్కి తాళం తీసి పక్కపై వాలి చూసేంతలో రామయ్యగారి కెన్నో సత్యాలు ఒకటి వెంట ఒకటి తళుక్కుమన్నాయి.

ఎన్నాళ్ళ గడపగల డిలా తను ! తన వృద్ధాప్యం గడపనిస్తుందా ! రామయ్యగారి గుండెల్లోంచి నిట్టూర్పు ఒకటి అసంభవమని సమాధానం చెప్పింది. పైగా ఇంకోసారి తను స్వరూప్‌ని కలిస్తే ఏం మాట్లాడతాడు ! "వాలో అతనికి చెప్పాల్సిందంతా చెప్పేశాను. ఇంకోసారి నన్ను చూడగానే అతను విసుక్కుంటాడు !" నీరసంగా ఆయనకి ఆయనే చెప్పుకున్నాడు. పగటికాంతులు ఎక్కువవుతున్నకొద్దీ, గడచినరాత్రి మరీ కలలాగ కనిపించసాగింది

"నేను జీవితమంతా ఆశించిందీ, ఈ కాలే జీకి వచ్చిందీ యిందుకోసం ఈ ఒక్కరాత్రి కోసం ఇది కాస్తా మామూలైపోయి యీ అందం, థ్రిల్ పోకముందే వెళ్లిపోతాను !" బాధ, సంతోషం కాని నిర్లిప్తతలో రామయ్యగారు నిశ్చయంగా అను కున్నారు

స్వరూప్‌కో ఉత్తరం రాసిపెట్టి, బట్టలు, సామాన్లు సర్దేశాడు. గదిలో ఇంకా గుర్రుపెట్టి నిద్రపోతున్న వెంకట్రావుని లేపకుండానే రామయ్య వెళ్లిపోయాడు

ఆ సాయంకాలం నాలుగింటికి మెయిల్లో ఓ వృద్ధుడు కిటికీదగ్గరగా కూర్చొని ఆకా శంలో చూపు ఉంచాడు. ఆకళ్లలో ఎన్నటికీ సాయుని, తృప్తి, తన్మయం [illegible]యి. ఆ చేతుల్లో ఒక చిన్ని పుస్తకం [illegible]